TELTEL/2023/87917

జనంవెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 19 శనివారం 05 - 04 - 2025 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజిలు : 8 వెల : 6/-

కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో అప్రమత్తమైన ప్రభుత్వం

జనం వెలుగు, హైదరాబాద్:– కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో ప్రభుత్వం అప్రమత్తమైంది హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ,అటవీ, హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది.

భట్టి విక్రమార్కతో సీఎస్ సమావేశం.

కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. నేటి నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ జ్యుడీషియల్,ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం, అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం. అది అటవీ ప్రాంతమా, కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా, అని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడ ఇంకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి? అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా, చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నారని విద్యార్థుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కంచ గచ్చిబౌలిలో ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకూడదని ధర్మాసనం ఆదేశించింది. కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సీఎస్ సందర్శించాలి. ఈనెల 16లోపు అఫిడవిట్ దాఖలు చేయాలి. అమికస్ క్యూరీ లేవనెత్తిన ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అటవీ భూమిగా భావిస్తున్న కంచ గచ్చిబౌలిలో చెట్లను తొలగించి అభివృద్ధి కార్యకలాపాలు అంత హడావుడిగా చేపట్టాల్సిన అవసరమేంటి?, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ మదింపు ధ్రువీకరణ నివేదిక తీసుకుందా, చెట్ల నరికివేత కోసం అటవీ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందారా, స్థానిక చట్టాలను అమలు చేశారా మార్చి 15న అటవీ భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో అటవీ, పర్యావరణ వ్యవహారాల్లో నిపుణులు కాని అధికారులను నియమించాల్సిన అవసరమేంటి, వారికి అడవుల గురించి ఉన్న అనుభవమేంటి, అక్కడ నరికిన చెట్లతో వచ్చిన కలపను ఏం చేస్తోంది, అనే ప్రశ్నలకు సమాధానాలతో కూడిన సమగ్ర నివేదిక సమర్పించాలి' అని సిఎస్ కు ఆదేశాలు జారీ చేసింది.

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం

వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

జనంవెలుగు, హైదరాబాద్ ఏప్రిల్ 4:– కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని మండిపడ్డారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయన్నారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా భోగిలో ఉన్నప్పటికి మహిళపై అత్యాచారం జరిగిందని.. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి అతని ముందే మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పారు. ఇక, నాగర్ కర్నూల్ లో క్రూరంగా ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగిందని.. అలాగే, మార్చి 31న జర్మనీ మహిళపై హైదరాబాద్ పహాడీ షరీఫ్ లో అత్యాచారం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇన్ని అత్యాచారాలు జరుగుతున్న కాంగ్రెస్ సర్కార్ మాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా.. ఇన్ని అత్యాచారాలు జరగడం ఏంటని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఘోరమైన ఘటనలు జరుగుతున్నా.. సిఎం రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? ధ్వజమెత్తారు. పోలీస్ కమాండ్ కంట్రోస్ సెంటర్ లో కూర్చుని.. హెచ్ సియుకు సంబంధించిన భూములను ఎలా కొల్లగొట్టాలని ప్లాన్ చేస్తున్నారు తప్ప.. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాపై మాత్రం చర్చించడం లేదని ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తల్వేదలో 'జై భీమ్ - జై బాపు - జై సంవిధాన్' కార్యక్రమం

జనంవెలుగు, నందిపేట్:– నందిపేట్ మండలంలోని తల్వేద గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'జై భీమ్, జై బాపు, జై సంవిధాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు గ్రామంలోని కాలనీల్లో పాదయాత్ర నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్ మాట్లాడుతూ "గాంధీ, అంబేద్కర్ లపై అసత్య ప్రచారం చేయడం, చరిత్రను వక్రీకరించడం అత్యంత బాధాకరం. రాజ్యాంగ విలువలను నిర్లక్ష్యం చేస్తూ, లౌకికవాదాన్ని దెబ్బతీసే పార్టీల విధానాలను ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు. గ్రామంలోని అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పాదయాత్ర నిర్వహించారు. ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిప్పెర సాయిరెడ్డి, ఇసూబ్, గంగారెడ్డి, బొంకం గంగారెడ్డి, బైండ్ల ప్రశాంత్, గంగయ్య, జమీల్ ఖదీర్, అక్బర్, జావిద్, శ్రీకాంత్, రాజేశ్వర్, సిరిగిరి శ్రీనివాస్, మన్నెసాగర్, తిమ్మల శివ, క్యాతం చిన్నయ్య, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి మేధావులనద్దించే పాఠశాలలు

మాజి మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.

జనం వెలుగు, బాల్కొండ:– ప్రస్తుతం సమాజానికి మేధావులనద్దించే పాఠశాలలేనని మాజి మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నాడు. మండల కేంద్రమైన వేల్పూరు పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించాడు. ఆస్తులు కరిగి పోతాయేమో గాని పాఠశాలలో నేర్చుకున్న విధ్య అనే జ్ఞానం మనకు ఊపిరి ఉన్నంత కాలం పనిచేస్తుందని ఆయన అన్నాడు. నేను చదివిన ఇంజనీరింగ్ వలన రాష్ట్ర సచివాలయ నిర్మాణం, అమర వీరుల స్మారకం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహా నిర్మాణంలో నన్ను బాగస్వామ్యం చేసిందని ఆయన తెలిపాడు. పేదరికం చదువుకు అడ్డం కాకూడదని ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, పిఆర్ టియు మోహన్ రెడ్డి, సీతయ్య, ఉపాధ్యాయులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్మికుల సభను విజయవంతం చేయండి

జనం వెలుగు, ఆర్మూర్:– నారాయణపేట్ లో శనివారం నిర్వహించే గ్రామ పంచాయతి కార్మికుల రెండవ మహా సభను విజయ వంతం చేయాలని టియుసిఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం ముత్తెన్న కోరాడు. ఆర్మూర్ పట్టణంలో శుక్రవారం వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరిం చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాడు. రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలలో సుమారు 60 వేల మంది కార్మికులు మల్టిపర్పస్ విధానంలో పని చేస్తు న్నారని, ఇందులో అట్టడుగు వర్గాల వారే అధికంగా పని చేస్తున్నారని ఆయన అన్నాడు. అవుట్ సోర్సింగ్ కాంటాక్ట్ జీఓల ప్రకారం కాకపోయి నా కనీసం జిల్లా కలెక్టర్లు నిర్దేశించిన వేతనాలు గ్రామ పంచాయతి కార్మికులకు అందట్లేదని ఆయన అన్నాడు. గ్రామ పంచాయతి కార్మికులకు 26 వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యూటి, పది లక్షల జీవిత భీమా, సాధారణ మరణానికి 5 లక్షల ఇవ్వాలని ఉన్న జిఓను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు. నెలల తరబడి గ్రామ పంచాయతి కార్మికులకు జీతాలాపకుండా చూడాలని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు రాజేశ్వర్, అరవింద్, మండల నాయకులు శ్రీనివాస్, నజీర్, నిమ్మల నిఖిల్, గగ్గుపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సింది అధికారులే

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.

జనం వెలుగు, ఆర్మూర్:– ప్రభుత్వ భూములు గాని, ఇరిగేషన్ భూములు గాని కబ్జాదారుల నుండి రక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నాడు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడాడు. అధికార, అనధికార పార్టీల నాయకులకు కొమ్ముకాయకుండా, ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన అన్నాడు. పైలెట్ ప్రాజెక్టు కింద ఆర్మూర్ నియోజక వర్గంలోని వివిధ మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా, వాటి నిర్మాణాలు ఎంత మేరకు జరిగాయని, మండు తున్న ఎండలు వలన ప్రజలకు త్రాగునీరు కొరత లేకుండా చూసుకో వాలని ఆయన అన్నాడు. ఆర్మూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారి అనుమతితోనే గృహ నిర్మాణాలు జరగాలని, అధికారి అనుమతి లేనిదే చేపట్టే ఇండ్ల నిర్మాణాలను అడ్డుకోవాలని ఆయన తెలిపాడు. ఆర్మూర్ లో వెంచర్లు వేసిన ప్రభుత్వ నిబంధనల మేరకు వేయాలని, ప్రభుత్వ భూములను గుర్తించి హద్దు రాళ్ళను పెట్టాలని ప్రభుత్వ భూములపై ఎల్లవేళల అధికారుల నిఘా పెట్టాలని ఆయన అన్నాడు. ప్రభుత్వ భూములను గాని ఇరిగేషన్ భూములను గాని కబ్జాలు చేయడానికి ప్రయత్నిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన వివరించాడు.

మండల కేంద్రంలో చలివేంద్రాల ప్రారంభం

జనంవెలుగు, నందిపేట్: నందిపేట్ మండల కేంద్రంలో ముదురుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలకు దాహార్తి తీర్చాలని, తన వంతు సేవనందిస్తున్న మండల కేంద్ర నాయకులు ఎర్రం సిలిండర్ లింగం. శుక్రవారం నాడు కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు ముంగి రాములు మహారాజ్ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహం, బస్టాండ్ వద్ద చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముంగి రాములు మహారాజ్ మాట్లాడుతూ ప్రజలు ఎండల తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళ బయటకు వెళ్లకూడదని సూచించారు. ఎండ తాపాన్ని తట్టుకునేందుకు మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఉచితంగా తాగునీరు అందించేందుకు ఎర్రం సిలిండర్ లింగం స్వయంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, వ్యాపారస్తులు, పలువురు భక్తులు పాల్గొని, సేవా కార్యక్రమాన్ని సమర్థించారు.